



www.tharanam.net

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**
**బుధవారం** సెప్టెంబర్ 11, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష
ఋతువుభాద్రపద మాసం - శుక్ల పక్షం
తిథి:అష్టమి వారం:బుధవారం(సౌమ్యవాసరే)
నక్షత్రం:జ్యేష్ఠ దుర్ముహూర్తము:ఉ11.32 - 12.21
అమృతకాలం:ఉ8.11 - 9.51
రాహుకాలం:మ12.00 - 1.30
యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి


సంపుటి : 09 సంచిక : 12 వైఎస్ఆర్/కడప బుధవారం 11 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 12 YSR/KADAPA Wednesday, 11 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


# రాబోయే ఐదేళ్లలో 5వేల సైబర్ కమాండోలు:

### అమిత్ షా

దిల్లీ: సెప్టెంబర్ 10. (తరణం బ్యూరో) సైబర్ సెక్యూరిటీప్రాముఖ్యత గురించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తుందని..మానవత్వానికి ఈ సాంకేతికత ఓ వరం లాంటిదన్నారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న షా ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరానికి హద్దులు లేవని.. దానివల్ల కలిగే ముప్పును కలిసి ఎదుర్కొనేందుకు వాటాదారులంతా ముందుకురావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. "సైబర్ సెక్యూరిటీ జాతీయ భద్రతలో అంతర్భాగం. ప్రస్తుతం ఇది అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారింది. ఇది లేకపోతే దేశాభివృద్ధి సాధ్యం కాదు. అందుకోసం మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి. ఈ సాంకేతికత మానవత్వానికి ఓ వరం లాంటిది. దేశ ఆర్థిక పురోగతికి ఇది ఎంతగానో దోహదపడుతుందనడంలో ఏ సందేహం లేదు" అని అమిత్ షా పేర్కొన్నారు. సైబర్ ప్రపంచం సురక్షితంగా..దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని తెలిపారు. "సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు రానున్న ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలను శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలో జరిగే



లావాదేవీల్లో 46 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. కాబట్టి, సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది" అని దాన్ని ప్రాముఖ్యతను షా నొక్కి చెప్పారు.

# కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటా 50శాతానికి పెంచాలి:

### సీఎం రేవంత్



హైదరాబాద్: సెప్టెంబర్ 10 (తరణం బ్యూరో)కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సంఘాన్ని కోరారు. మంగళవారం ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరిగింది.ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్'గా పిలుస్తున్నామన్నారు. బలమైనా పునాదులున్నా.. రాష్ట్రం ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటోందని చెప్పారు. భారీ రుణభారం రూ.6.85లక్షల కోట్లకు చేరుకుందన్నారు."గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు భారీగా అప్పులు చేశారు. ఆదాయంలో అధికంగా రుణాల చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించాల్సి ఉంది. నిర్వహణ సరిగా లేకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం పడుతుంది. రుణ సమస్య పరిష్కారానికి తగిన సహాయం, మద్దతు ఇవ్వాలి. రుణాల్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి. రీస్ట్రక్చర్ చేయకపోతే అదనపు ఆర్థిక సాయం చేయాలి. తెలంగాణను ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యత నెరవేరుస్తాం"అని సీఎం రేవంత్ తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### : సీఎం చంద్రబాబు



అమరావతి : సెప్టెంబర్ 10. (తరణం బ్యూరో)వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు అందుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి..భారీ వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ బుధవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు సాయంత్రానికి విజయవాడ నగరంలో సాధారణ స్థితి నెలకొంటుందని, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. నిత్యావసర సరకుల పంపిణీ సాఫీగా జరుగుతోందని, నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర తుపాన్లు అధికంగా సంభవించే ప్రాంతమని, వాటిని ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాలను ముందుగానే అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం తప్పిందని ఆయా జిల్లాల అధికారులు సీఎంకు వివరించారు. తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతామారామరాజు, కాకినాడలో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప సెప్టెంబర్ 10 (తరణం విలేకరి)కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షురాలుగా విజయ జ్యోతిని నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆమెకు నియామకము పత్రాలు ఇచ్చారు బద్వేలు నియోజకవర్గానికి చెందిన విజయ్ జ్యోతి గత ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. విజయ జ్యోతి రాజకీయాల్లోకిరాకముందు వివిధ బ్యాంకుల్లో మేనేజర్ గా పనిచేశారు బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూనే ఆమె ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు. మొట్టమొదట ఆమె తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా బద్వేలు అసెంబ్లీ నుంచి పోటీ చేశారు ఆ తరువాత రాజకీయాలకు కొద్దికాలం దూరంగా ఉన్నారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం

### .. కోతకు గురైన రహదారులు



అనకాపల్లి: సెప్టెంబర్ 10 (తరణం బ్యూరో)భారీ వర్షాలకు ఉత్తరాంధ్ర జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారడంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని తాండవ, వరాహ నదులు ఉగ్రరూపం దాల్చాయి. భారీ వర్షాల కారణంగా ఎస్.రాయవరం మండలం వద్ద ఇందేసమ్మ వాగు ఉద్ధృతికి ఘాట్ రోడ్డు కోతకు గురైంది. పట్టణంలోని తాండవ నదికి ఆనుకుని ఉన్న చాకలిపేట ఇంకా ముంపులోనే ఉంది. సత్యవరం వద్ద తాండవ నది వంతెన పైనుంచి వరద ప్రవహించడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో హోంమంత్రి అనిత పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వరద బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వరదలు తగ్గుముఖం పట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులను హోం మంత్రి ఆదేశించారు.వర్షాలతో అపరిశుభ్రత.. విష జ్వరాలుడాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో చెత్త పేరుకుపోయింది. అపరిశుభ్రత పెరిగిపోవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. గడిచిన వారం రోజులుగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య భారీగా పెరిగింది.

# హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం వేడుకలపై స్పష్టత ఇచ్చిన హైకోర్టు

హైదరాబాద్: సెప్టెంబర్ 10. (తరణం బ్యూరో)హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన వేడుకలపై తెలంగాణ హైకోర్టు స్పష్టత ఇచ్చింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. పీఓపీ విగ్రహాలను



జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని ఆదేశించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది.

# లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర:

### మంత్రి నారా లోకేశ్

అమరావతి: సెప్టెంబర్ 10 (తరణం బ్యూరో)వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ వైకాపా విష ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా కుట్రలు బయటపడకుండా ఆ పార్టీ నేతలు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. "అధికారం అండతో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపారు. 5 ఊళ్లను నామరూపాలు లేకుండా చేశారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొని కూల్చేయాలని కుట్ర చేశారు.



విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాల నామరూపాలు లేకుండా చేసి లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. దీన్ని ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే.. అమలు చేసింది వైకాపా ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్" అని లోకేశ్ పేర్కొన్నారు.

# వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.



నెల్లూరు సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )రాపూరు మండలంలోని అక్కమాంబపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఉట్టి మహోత్సవం ఘనంగా జరిగింది.స్వామివారికి విశేష పూజలు అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని గణనాదుడ్ని దర్శించుకున్నారు. అనంతరం లడ్డూ వేలం పాటలు నిర్వహించగా.. నక్కా ప్రసాద్ అనే వ్యక్తి ఆరు వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు

## టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం



రాజంపేట. సెప్టెంబర్. 10(తరణం ప్రతినిధి)వినాయక చవితి సందర్భంగా సోమవారం రాజంపేట పట్టణం సరస్వతి పురంలో చల్ల సుధాకర్ బాబు, హరి నాయుడు,నవీన్, నారాయణ, బి.శ్రీను,గోపాల్,దీపు,కుమార్,రవి,సుబ్బరాయుడు,భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని స్వామి మండపములో కొ లువుతీరిన గణనాధునినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆదిత్యాన్ని స్వీకరించినారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసు సుబ్రమణ్యంను కమిటీ సభ్యులు శాలువాలు,పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి. రమణ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంజీవ నాయుడు, శామీర్ భాష, గుగ్గిళ్ళ చంద్రమౌళి, సుధాకర్, ఉమామహేశ్వర్, శ్రీధర్ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి వర్మ, డాక్టర్ తో రామయ్య లతోపాటు గ్రామ ప్రజలు,భక్తులు, టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వినాయక నిమజ్జనం.



కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 10(తరణం విలేఖరి) గణేష్ నిమర్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు గణేష్ సేవా సంఘం తరఫున 31 డివిజన్ మాజీ కార్పొరేటర్ తెలిపారు. సోమవారం వి వినాయక చవితి ఉత్సవాల్లో మూడవరోజు వినాయక నిమర్జనం సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కడప బ్రాహ్మణ వీధిలోని సి.వి రావు వీధి నందు గత 40 సంవత్సరాల నుంచి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వినాయక విగ్రహాన్ని పెడుతూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని గణేష్ సేవా సంఘ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వినాయక లడ్డు వేలం పాటలో మదనపల్లి చైతన్య 50వేల రూపాయలకు వినాయకుని లడ్డు వేలంపాటలో పాడినట్లు నిర్వాహకులు తెలిపారు మదనపల్లి చైతన్యకు గణేష్ సేవా సంఘం తరఫున సత్కార కార్యక్రమం మరియు లడ్డును మేళా తాళాలతోటి అందించడం జరిగిందని గణేష్ సేవా సంఘ సభ్యులు తెలిపారు స్వామి ఉత్సవ కార్యక్రమంలో నిమర్జనం కార్యక్రమంలో శివ, శేషగిరిరావు, ప్రసన్న, కౌశిక్, అనిరుద్, సతీష్ బాబు, రఘు, శీను, భాస్కర్, సౌజన్య, మహ తి, వాణి, రాజేశ్వరి, రేణుక, పుష్పవతి, మాలతి, భారతి, లతా, రేణుక, ఐశ్వర్య, శ రద, సివిఆర్ వీ ది లోని చిన్నారులు పాల్గొ నీ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు ఎం ఎల్ ఎన్ సురేష్ బాబు, శివ తెలిపారు

# నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు కు ఎంపికైన చిట్వేలు ఉపాధ్యాయులు

## -డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు కు ఎంపికైన చిట్వేలు ఉపాధ్యాయులు పసుపుల రాజశేఖర్

చిట్వేలి సెప్టెంబర్ 10( తరణం విలేకరి ):అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా మరియు ఎన్సిసి అధికారిగా సేవలందిస్తున్న పసుపుల రాజశేఖర్ కి 2024 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ కు ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వతంత్ర భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి 137 వ జయంతి సందర్భంగా యువతేజం , కలాం విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాబోధనా, సాహిత్య, సాంస్కృతిక , సమాజ సేవ రంగాలలో విశేషమైన కృషి చేసిన వారికి ఈ జాతీయస్థాయి అవార్డులను ప్రధానం చేస్తారని తెలియజేశారు. ఈ అవార్డుకు తనకు విద్యాబోధన , సామాజిక సేవ రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఎంపికైనట్లు తెలియజేస్తూ, ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ అవార్డు ప్రధానోత్సవానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ముని మనవడు అయిన సుబ్రహ్మణ్య శర్మ ప్రత్యేక అతిథిగా వస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారన్నారు. ఈ అవార్డును



రాజశేఖర్ ఈ నెల 14 వ తారీఖున తిరుపతిలో అందుకోనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# అంగ రంగ వైభవంగా శ్రీవారి నగర్ లో వినాయక నిమర్జనం.

## ఆధ్యాత్మిక వాతావరణం లో లడ్డు వేలం. 25 వేల రూపాయలకు లడ్డు ను దక్కించు కొన్న శశాంత్.

మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం శ్రీవారి నగర్ నందు అంగ రంగ వైభవంగా వినాయక నిమర్జన కార్యక్రమం జరిగింది. స్థానిక గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆధ్యాత్మిక పండుగ వాతావరణం లో లడ్డు వేలం పాట కొనసాగింది.వినాయకుడి లడ్డు వేలం పాటలో టిటిడి కళావతి కృష్ణ మనవడు శశాంత్ 25 వేల రూపాయలకు హెచ్చు పాట దారుగా నిలిచి స్వామి వారి లడ్డు ను దక్కించు కొన్నాడు. దింతో స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు హెచ్చు పాట దారైన శశాంత్ ను సన్మానించి స్వామి వారి లడ్డు మరియు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. గణపతి స్వామి నిమర్జన కార్యక్రమం లో భాగంగా కోలాటం, డీజే, చెక్క భజనలు తో శ్రీ వారి నగర్ లో ఊరేగింపు కొనసాగింది. ఇందులో భాగంగా శ్రీ వారి నగర్ నుండి తట్టివారిపల్లె చెరువు వరకు



కన్నుల పండుగ గా భక్తి భావం తో ఊరేగింపు గా వెళ్లి చెరువు లో వినాయక నిమర్జన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి నగర్ కు చెందిన వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, స్వామి వారి భక్తులు, స్థానిక శ్రీవారి నగర్ ప్రజలు , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ సేవలకు విశిష్ట గౌరవ భారత సేవా రత్న అవార్డు కు ఎంపిక.

## అవార్డు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన హెల్పింగ్ మైండ్స్ బృందం. సెప్టెంబర్ 14న ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్.

మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి కేంద్రం గా ఫుడ్ బ్యాంక్స్,సానిటరీ ప్యాడ్ బ్యాంక్,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్,క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు, ఉచిత రక్త వర్గీకరణ,రక్తదాన శిబిరాలు, అనాధ మృతదేహాల అంత్య క్రియలు, కరోనా విపత్కర పరిస్థితుల్లో నిస్వార్ధపు సేవలు,కరోనా మృత దేహాల అంత్యక్రియలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలకు గాను విశిష్ట గౌరవ జాతీయ భారత సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థా పకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా, సెప్టెంబర్ 14న బెంగళూరులో నిర్వహించే జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో తనకు అవార్డు ప్రదానం చేయనున్నారని తెలిపారు. సామాజిక



సేవలో విశేష కృషి చేసిన స్వచ్ఛంద సేవకులకు, సమాజానికి సేవ చేసిన వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేయనున్నారన్నారు. తన సేవలను గుర్తించి భారత సేవా రత్న అవార్డు కు ఎంపిక చేసిన సోమల రాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై ఉద్యమిద్దాం

## -ఎ.ఐ.యస్. బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ పిలుపు.

కడప , చిన్న చౌక్, సెప్టెంబరు -10-(తరణం విలేఖరి)-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలపట్ల చిత్తశుద్ధితో పనిచేయడంలేదని, ప్రభుత్వ విద్య బలోపేతంకై కృషిచేయకుండా కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ముందుకు సాగితే రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమం మొదలవుతుందని, విద్యారంగా సమస్యలకై ఉ ద్యమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ పిలుపునిచ్చారు.సోమవారం కడప నగరంలోని 17 వ కేఫ్ మినీ హాల్ లో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి విద్యార్థి చదువుకొనుటకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు అందజేస్తామని హామీఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పారని వారు విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులసంఖ్య పెరిగి ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నప్పటికికూడా అరకొర నోటిఫికేషన్లుఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని, ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగాఉన్న అన్నిపోస్టులను వెంటనే భర్తీచేయాలని వారు వాపోయారు. గత ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగులను పెడచెవిన పెట్టడంతో ఎన్నికలలోకూడా గత ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అలా కాకుండా విద్యార్థులు నిరుద్యోగులపట్ల చిత్తశు ద్ధితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు సబ్ జైలు కన్నా ధ్వాన్న రీతిలో ఉన్నాయని, మూడు నాలుగు హాస్టల్లకు కలిపి ఓకే వార్డెన్ ఇంచార్జిగా ఉండటంవల్ల విద్యార్థుల పర్యవేక్షణ మరియు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో లోపం జరుగుతున్నదని వారు దుయ్యబట్టారు. గత ప్రభుత్వం నుండి ఈ నెల వరకు కాస్మొటిక్ మిస్ చార్జీలు అందక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి, సమస్యలను పరిష్కరించాలని లేకుంటే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యం లో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ. ఐ. యస్. బి )జిల్లా కన్వీనర్ గా సగిలి రాజేంద్ర ఎన్నిక. అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి కడప జిల్లా కన్వీనర్ గా తగిలి రాజేంద్రను ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ తెలిపారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన సగిలి రాజేంద్ర మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి, జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లాలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ఏఐఎస్బి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎన్ అబ్దుల్లా,ఆసిస్, వై చరణ్, ముబారక్, అన్వర్ భాష,నవీన్, అజమాతుల్ల,సుభాన్, సందీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

11.09_Thur-Tharanam 1-8.qxd 9/10/2024 6:34 PM Page 3



# భార్యను కడ తేర్చిన భర్త

### కత్తితో దారుణంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి

నెల్లూరు సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )అగ్ని సాక్షిగా తాళికట్టి.. ఏడడుగులు నడచి.. జీవితాంతం తోడుగా ఉంటానని వేద మంత్రాల నడుమ.. పెద్దల సమక్షంలో చేసిన ప్రమాణం మాటలకే పరిమితమైందనడంలో ఎలాంటి సందేహం లేదు..అక్కడక్కడ కుటుంబ కలహాలు,అనుమానాలతో భార్యలను భర్తలు కడతేరుస్తున్నారు.కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడ్డా కనికరించడంలేదు..ఈ క్రమంలో భాగంగానే సైదాపురం మండలంలోని గంగదేవిపల్లి ఎస్సీ కాలనీలో చింతలపూడి లావణ్యను ఆమె భర్త మహేంద్ర కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు.సైదాపురం మండలంలోని గంగదేవిపల్లి ఎస్సీ కాలనీలో చింతలపూడి మహేంద్ర,లావణ్య దంపతులు నివాసముంటున్నారు.వీరికి పదేళ్ళ లోపు ఇద్దరు పిల్లలున్నారు..అన్యోన్యంగా సాగిపోతున్న వారి జీవితంలో అనుమానం అనే బీజం కలహాలకు కారణమైంది..భార్య లావణ్యపై..భర్త మహేంద్ర అనుమానం పెంచుకున్నాడు.ఇదే విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరిగేవి.ఈ క్రమంలో భాగంగానే సోమవారం రాత్రి ఇద్దరి మద్యా వాగ్వివాదాలు జరిగినట్లు తెలిసింది.క్షణికావేశంలో మహేంద్ర..తన భార్య లావణ్య కత్తితో దారుణంగా నరికి చంపాడు..వెంటనే పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోయాడు.విషయం తెలుసుకున్న సీఐ



విజయక్రిష్ణ,ఎస్ఐ క్రాంతి కుమార్ లు సంఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.సమీప ప్రాంతాల వారినుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయక్రిష్ణ తెలిపారు.

# విజయదుర్గ కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-10-(తరణం విలేఖరి)-కడప నగరంలోని విజయ దుర్గ కాలనీలోని 4వ రోడ్డులో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్టించిన గణనాయకుని విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఎ సి కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సిఆర్ఐ పెద్ద సుబ్బరాయుడు, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి, సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, విజయదుర్గా కాలనీ వాసులు,ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకుని విగ్రహం దగ్గర పూజలో పాల్గొన్న ,టీడీపీ, డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డి పల్లి , సెప్టెంబర్ 10 తరణం విలేఖరిమండలం దప్పేపల్లి గ్రామం,గొల్లపల్లి , వీరారెడ్డి గారి పల్లిలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గరకి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు రాయచోటి నియోజకవర్గ టీడిపి నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ సంధర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ ప్రజలందరికీ గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవిస్తూ. మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ , లక్కిరెడ్డి పల్లి మండలం లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత . ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభం చేస్తాం అని వచ్చే ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి చొరవతో సంబేపల్లి మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం చేయటమే వారి మొదటి ప్రాధన్యత అని ఈ



సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ నిమర్జనకార్యక్రమం.



కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 10(తరణం విలేఖరి) కడప నగరంలోని చెన్నూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసినటువంటి గణేష్ విగ్రహము ఏర్పాటు, పూజలు, నిమర్జనం కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. వినాయక చవితి రోజు వినాయక విగ్రహ%శీ% మండపంలో పెట్టి విశేష పూజలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మూడో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించి దేవుడు నిమర్జనం కార్యక్రమాన్ని వైభవంగనిర్వహించినట్లు తెలిపారు, నిమర్జనం సమయంలో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వృద్దులు, చిన్నారులు, యువతీ యువకులు పాల్గొని జై గణేష్ మహారాజ్ కి జై అంటూ, గణపతి పప్పా బోలియే, అంటూ నినాదాలు చేస్తూ ఆనంద ఉత్సాహాలతో నృత్యాలు చేస్తూ గణేష్ నిమర జ్జనం కార్యక్రమం నిరాటంకంగా సాగిందని చెన్నూరు బస్టాండ్ గణేష్ మండప కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రమేష్, ఐ భాస్కరరావువిజయ్, శివప్రసాద్, బాలాజీ, హరి, మిస్టర్ లంబు, బాబు, బుజ్జి, అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు పాల్గొని గణేష్ నిమర జ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.

# ఉచిత మోకాలి చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన.

### ఏబిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ సహకారం.
### లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఐ హాస్పిటల్ నందు జరుగుతున్న ఉచిత మోకాలి చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళవారం ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి పర్యవేక్షణ లో కార్యక్రమం కొనసాగింది. ఈ నెల 12 వ తేది వరకు కొనసాగే ఈ శిబిరం లో రాజస్థాన్ డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సంతన్ సహకారం తో మోకాలి నొప్పి, వెన్నెముఖ నొప్పి మరియు సర్వైకల్ నొప్పి కి చికిత్స అందించడం జరుగు తోందని డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ఆదివారం ప్రారంభమైన ఈ శిబిరం గురువారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు మరియు సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయిని కావున అవసరమైన, ఆసక్తి కలిగిన ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం లో మోకాలి కి ఆపరేషన్, చికిత్స లేకుండా జర్మనీ టెక్నిక్ ద్వారా బ్రేస్ తయారు చేయబడిందన్నారు. ఈ పద్దతి లో చికిత్సను 5 రోజుల పాటు తీసుకొంటే ఉపశమనం ఉంటుందని డా. ఇంద్రపాల్ కసూరియా బి ఈ ఎం ఎస్, థెరపిస్ట్ భూపేంద్ర చౌదరి లు స్పష్టం చేశారు.



ఈ శిబిరానికి వచ్చే వారు ఎక్స్-రే, ఎంఆర్ఐ, మరియు రోగ నిర్ధారణ కు సంబంధించి వివరాలతో సంప్రదిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు లయన్స్ ఐ హాస్పిటల్, సొసైటీ కాలనీ లో సంప్రదించగలరని కోరారు.

# విజయవాడ జక్కంపూడి ముంపు ప్రాంతాలలో సహాయక చర్యల్లో పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే



కమలాపురం, సెప్టెంబర్ 10(తరణం విలేఖరి) విజయవాడ జక్కంపూడి వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ, ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు, ఆహారం, మెడిసిన్స్ అందుతున్నాయా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకుంటూ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలందరికీ సహాయం అందేలాగా చేస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది అని, భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు భరోసానిచ్చారు కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి .ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, లేబాక ప్రతాప్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పవన్ రెడ్డి, ఐటీడీపీ కడప పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్,ఐటీడీపీ మణికంఠ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణనాథుని ఊరేగింపు

సిద్దవటం సెప్టెంబర్ 10(పత్రి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి ఆలయ సన్నిధిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఘననాథునికి నాలుగు రోజులుగా విశేష పూజలు జరిగాయి. మంగళవారం నిమజ్జన కార్యక్రమం ఎంతో వైభవంగా ముగిసింది.గణనాధుని మేళ తాళాలు,బాణా సంచారాల మధ్య పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ మండలంలోని పెన్నా నదిలో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన వేడుకల్లో ప్రజలు,భక్తులు పాల్గొని గణనాధునికి కాయ కర్పూరాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో చిందులు వేశారు. నాలుగు రోజులుగా పూజలు అందుకున్న స్వామివారి లడ్డూను లక్కీ డీప్ ద్వారా డ్రా తీశారు.ఈ లక్కీ డీప్ లో ఒక్కొక్కరు 100 రూపాయలు చొప్పున 145 మంది చెల్లించారు. అందులో 143 వ నెంబర్ లక్కి డిప్ ద్వారా శంఖవరం నరేష్ స్వామి వారి లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూలమాలవేసి అభినందించి వినాయకుడి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గణేష్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



11.09_Thur-Tharanam 1-8.qxd 9/10/2024 6:34 PM Page 4



# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏకలవ్య ఫౌండేషన్ వ్యక్తిత్వ పోటీలకార్యక్రమం .



కమలాపురం, సెప్టెంబర్ 10(తరణం విలేకరి) గురుకుల పాఠశాల నందు స్థానిక ప్రిన్సిపల్ తులసమ్మ ఆధ్వర్యంలో ఏకలవ్య ఫౌండేషన్ మరియు షిరిడి సాయి ఎలక్ట్రికల్ వారి సౌజన్యంతో విద్యార్థులకు నీటి సమస్యలు పరిష్కార మార్గాలు అనే కార్యక్రమం గురించి వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక లైబ్రరీ ఉమామహేశ్వరి నిర్వహించారు అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ వెంకట సుదర్శన్ స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశోధనలలో రాణిస్తు ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమతులు.

## మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్.



మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు పరిశోధన అవార్డు ల కార్యక్రమాన్ని నిర్వహించినారు. మంగళవారం కలశాలలోని అధ్యాపకులు మరియు విద్యార్థులు పరిశోధనలలో రాణిస్తున్నారని, ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్, ఎస్.సి.ఐ, ఐఈఈఈ మొదలైన వాటిలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పరిశోధన పత్రాలను ప్రచురించడం జరిగిందని, విద్యార్థులను మరియు అధ్యాపకులను మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. 9 లక్షల 60 వేలు రూపాయిలను ప్రోత్సాహకాలుగా తమ కళాశాల లోని అధ్యాపకులు మరియు విద్యార్థులకు అంద జేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ కృతతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ డాక్టర్ కృష్ణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైసర్ (ఆర్ అండ్ డి) డాక్టర్. తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్. శివయ్య లు పాల్గొన్నారు.

# 12న కమలాపురం మండలవ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం .

కమలాపురం , సెప్టెంబర్ 10(తరణం విలేఖరి)కమలాపురం మండలం లో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు 12వ తేదీన సమావేశం. నిర్వహిస్తున్నామని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్ ఏ సునీల్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ కమలాపురం మండలంలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 12న గురువారం ఉదయం 10 గంటలకు కబడ్డీ ,వాలీబాల్, సెటిల్ బ్యాట్మెంటన్, కోకో, చెస్, యోగ ల పై సమావేశం ఉంటుంది కావున వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆయన తెలిపారు

# ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు .

## జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ నినాదాలు చేస్తూ.

కవులాపురం . సెప్టెంబర్ 10(తరణం విలేఖరి) గత మూడు రోజులుగా పూజలు అందుకుంటున్న గణపయ్యలు నిమజ్జనానికి బయలుదేరారు వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను సోమవారం మండల పరిధిలోని కమలాపురం, చదిపిరాల ,పైడిమాను కాలనీ , గోపులాపురం, గొల్లపల్లి, రామచంద్రాపురం .తదితర గ్రామాలలో పూజలు అందుకుంటున్న గణపయ్యలు బాణ సంచారం పేల్చుతూ చిన్నారుల కేరింతల మధ్య ఓ బొజ్జ గణపయ్య ఏట్లో పడితే ఎన్నాళ్ళకొస్తా అంటూ గణపతి పప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నిమజ్జనానికి బయలుదేరారు ప్రజలంతా గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు చేపట్టారు మరికొన్ని గ్రామాలలో ఐదు రోజులు తొమ్మిది రోజులు కూడా ఏర్పాటు చేసుకున్నారునియోజకవర్గ వ్యాప్తంగా తదితర ప్రాంతాలలో ప్రత్యేక వినాయక విగ్రహా లు తయారు చేసే మండపాలకు తరలించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు నిమజ్జన సమయంలో ఎలాంటి అపసృతులు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు నిమజ్జనానికి వృద్ధులను చిన్నపిల్లలను తీసుకురావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు మండల పరిధిలోని పలు



గ్రామాల్లోని కలిసిన వినాయక విగ్రహాలను స్థానిక కుందునదిలో నిమజ్జనానికి తరలించారు చదిపిరాల కమలాపురం శ్రీనగర్ కాలనీ అడ్డరోడ్డు తో పాటు పలు గ్రామాలలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఘనంగా చిన్నపిల్లల గణనాయకుని, నిమజ్జనం



లక్కిరెడ్డిపల్లిసెప్టెంబరు-10-(తరణం విలేఖరి)-లక్కిరెడ్డిపల్లి , ఓల్డ్ బ్యాంకు కూడలి నందు శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన గణనాయకుని విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాణా సంచలతో డబ్బు వాయిద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న దొర చెరువు దగ్గర నిమజ్జనం, సి, ఐ, కొండారెడ్డి, మరియుఎస్సై, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వన్ బిలియన్ యూత్ ఫర్ పీస్ కార్యక్రమం.

మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పేస్ స్వచ్ఛంధ సంస్థ మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ల ఆధ్వర్యంలో ముత్తూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వన్ బిలియన్ యూత్ ఫర్ పీస్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులచే ప్రపంచ శాంతి కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమం లో హింసకు, అణ్వాయుధాలకు వ్యతి రేకంగా పోరాడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన యునైటెడ్ రెలిజియన్స్ ఇనిషియేటివ్ స్టేట్ ఆర్గనైజర్ మరియు పేస్ సంస్థ డైరెక్టర్ వి.యస్.రెడ్డి లు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా హింస ప్రవృత్తి ప్రబలిపోతోందని ఇది అశాంతికి దారితీస్తోందని దీని పరిణామాలు ముందు ముందు భయం కరంగా ఉండబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హింసకు అందరూ దూరంగా ఉండాలన్న విషయాన్ని విద్యార్థులకు బోధిస్తున్నామని ఆయన అన్నారు. చైతన్య సర్వీస్ సొసైటీ అధ్యక్షులు యం. పి.ఆనందన్ మాట్లాడుతూ శాంతిస్థాపన కోసం అందరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. కృష్ణ చరణ్, ట్రెజరర్ కరెస్పాండంట్ పట్నం




గిరిజమ్మాల్,ముత్తూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.కవితరాణి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జి.వి.ఎస్.బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హై రిస్క్ గర్భవతులను గుర్తించండి..

## మాతృ మరణాలను శిశు మరణాలను అరికట్టండి . డాక్టర్ పి జావలి ప్రసన్న.



కమలాపురం, సెప్టెంబర్ 10(తరణం విలేఖరి) పెద్దపల్లి ప్రార్ధమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారము రెండవ రోజు పరిధిలో జరుగుతున్న ప్రధాన ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత కార్యక్రమంను డాక్టర్. పి జావలి ప్రసన్న. ఆధ్వర్యంలో జరపడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ మండలం లోని లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి 12 వీక్స్ (వారాలు ) నమోదు ప్రాధాన్యత గర్భిణీ స్త్రీ లకు తెలియజేయడం ల్యాబ్ పరీక్షలు 102 ,108 వాహనాల ద్వారా సరైన సమయంలో సరైన చికిత్స అందించవలసినదిగా వైద్యాధికారి ఆదేశించడం అయినది . అదేవిధంగా సీజనల్ వ్యాధులు మలేరియా డెంగు వైరల్ ఫీవర్స్ ఫ్రైడే డే డ్రై డే జ్వరాలు వస్తుందని పరిసరాలు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా కోరడమైనది .గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులను పెంచడం, పి ఎం ఎస్ ఎంఏ ఇకనుంచి గురించి తెలియజేయడము ,పిసిపి ఎన్ డి టి యాక్ట్ పోషన్ అభియాన్ 2018 మార్చి 8 వ తేదిన ప్రారంభించారు ఈ ప్రోగ్రాం లో భాగంగా అనేమియా (రక్తహినత ) అడ్లోసెంట్ గర్ల్స్ ఉమెన్స్ రేప్రొడక్టవే వయసు, గ్రోత్ మేసుర్మెంట్ గురించి గురించి, పోషకాహారం గురించి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులపై వైకాపా నాయకులు దాడి

## మా కార్యకర్తలపై దాడి చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి సుగువాసి బాలసుబ్రమణ్యం

రాజంపేట.సెప్టెంబర్.10 (తరణం ప్రతినిధి)దళితులపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం జరిగిందని, మా నాయకులు పై దాడి చేసిన వారిని ఏ ఒక్కరిని వదిలిపెట్టమని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యం అన్నారు. మంగళవారం రాజంపేట గౌర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న కుంభగిరి వెంకటసుబ్బయ్య, కుంభగిరి మల్లయ్య, ఒంటిమిట్ట పెంచలమ్మ, సోద్దుల వెంకటమ్మ ను పరామర్శించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజంపేట మండల పరిధిలోని పులపుత్తూరు గ్రామంలో లో టిడిపి నేతలైన కుంభగిరి వెంకటసుబ్బయ్య, కుంభగిరి మల్లయ్య, ఒంటిమిట్ట పెంచలమ్మ, సోద్దుల వెంకటమ్మ ను సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటి ముందుర డీజే, బాణాసంచా పెట్టారు అని కక్షపూరితంగా కులం పేరుతో ద్వేషించి రాత్రి 10 గంటల సమయంలో లో దాడి చేయడం జరిగిందని తెలిపారు. కక్షపూరితంగా వ్యవహరించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని మీకు అన్ని విధాల అండగా అందుబాటులో ఉంటానని భరోసా కల్పించి, డాక్టర్లతో మాట్లాడి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కక్షపూరితంగా



దాడులు పాల్పడే ఏ ఒక్కరిని క్షమించి వదిలిపెట్టే ప్రశ్న లేదని ,వారు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దాడికి పాల్పడిన వైకాపా వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని, మండలంలో మళ్లీ ఎక్కడ ఇలాంటి సంఘటన లు జరగకుండా ఉండే విధంగా చూసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి. రమణ, లాయర్ లక్ష్మీనారాయణ, గుగ్గిళ్ళ చంద్రమౌళి, శంకర్ రెడ్డి, శామీర్, తుపాకుల అశోక్, కె ఎస్. నరసింహులు, వెంకటేష్ టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు

## అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి






హైదరాబాద్ సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. (టి యు డబ్ల్యూ జే ) టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియామకమైన కలుకూరి రాములు పదవి బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు.ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అది కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు. హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, కార్యదర్శి యాదగిరి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు,తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు గౌడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం

## ఉట్నూర్ లో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ సెప్టెంబర్10 (ఉట్నూర్ )తొలి భూపోరాటానికి నాంది పలికిన ధీరవనిత ఉద్యమ కారిణి చాకలి ఐలమ్మ అని,దొరల పాలనను అంతమొందించడానికి,ఆ మహనీయురాలు చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తినిస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ధీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిరంతరం పోరాడారని, ఆ ధీరవనిత పోరాటాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఆ మహనీయురాలి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.త్వరలో ఉట్నూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రజక సమాజానికి అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు.ఏ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని,ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లక్కారాం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షోరూంలలో బిల్లుకట్టి, బ్యాంకును మోసం చేసి, యూపీఐ మోసాలకు పాల్పడుతున్న ముఠా

## డీసీపీ నరసింహా ఆధ్వర్యంలో 13 మంది నిందితులు అరెస్ట్





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు కొని, తర్వాత ఆ వస్తువులను వేరే వారికి అమ్మేసి మోసాలకు పాల్పడు తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ డీసీపీ నరసింహ తెలిపారు. రాజస్థాన్ కు చెందిన ఒక ముఠా రాష్ట్ర వ్యాప్తంగా మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నాలుగు కోట్ల మేర యూపీఐ మోసాల కు పాల్పడినట్లు చెప్పారు. వారి నుంచి రూ.50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తు వులు, రూ.1.62 లక్షల నగదును స్వాధీనం చేసు కున్నామన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. నిందితులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ ల పరిధిలోని షోరూంలతో పాటు రాష్ట్రంలోని ఏదేని ఒక ఎలక్ట్రానిక్స్ షోరూమ్కు వెళ్లి అక్కడ వస్తువులను కొనుగో లు చేస్తారు. ఆ సందర్భంలో బిల్లు చెల్లించేందు కు రాజస్థాన్ లోని ముఠా సభ్యుడికి షోరూమ్ లోని క్యూ ఆర్ కోడ్ ను పంపి స్తారు. దీంతో ఆ వ్యక్తి షోరూమ్ కు యూపీఐ ద్వారా డబ్బులు పంపిస్తాడు. వస్తువులు కొన్న వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లి వాటిని అమ్మేస్తారు. ఆ తర్వాత రాజస్థాన్ లోని సదరు వ్యక్తి బ్యాంకుకు వెళ్లి పొరపాటున డబ్బును బదిలీ చేశానంటూ ఫిర్యాదు చేసి బ్యాంకు ద్వారా ఆ డబ్బును తిరిగి పొందుతాడు. నిందితులు ఇలా రెండు నెలలుగా 1,125 యూపీఐ లావాదేవీలను జరిపినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, బజాజ్ ఎలక్ట్రానిక్స్ బాధ్యుల ఫిర్యాదుతో ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి రాజస్థాన్ కు చెందిన 13 మంది యువకులను అరెస్ట్ చేసినట్లు డీసీపీ చెప్పారు. ప్రధాన నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ, ఏసిపి, సిఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం

## విద్యార్థినిలు నిర్భయంగా ఫిర్యాదుచేయాలి షిటిమ్ ఎస్ ఐ పెర్సిస్



నిర్మల్ సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని మహిళ భద్రతతే లక్ష్యం అని నిర్మల్ షిటిమ్ ఎస్ ఐ పెర్సిస్ అన్నారు మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712659550 లేదా డయల్ 100 కు పిర్యాదు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారుమహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,మహిళ భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత అని,విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా షీ టీం ఇన్చార్జ్ అధికారి ఎస్ఐ పెర్సిస్ నిర్మల్ పట్టణం లోని రాంనగర్ లోగల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకుషిటిమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పోక్సో ,సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారుజిల్లా కళబృందంచే నాటక రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెర్సిస్ ఎస్ఐ, షి టీం సిబ్బంది, కళాబృందం సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలుతదితరులు పాల్గొన్నారు

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా జిల్లాలో రజకులకు శిక్షణ కేంద్రాల ద్వారా భృతితో కూడిన శిక్షణను అందించి, గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన రజకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ అధికారి నరసింహ రెడ్డి, కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ గణేష్ మండలి లోపోలీసుల ప్రత్యేక పూజలు అన్నదానం





ఖానాపూర్ సెప్టెంబర్ 10(తరణం బ్యూరో ) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని బజరంగ్దళ్ గణేష్ మండపంలో స్థానిక సీఐ సైదారావు ఎస్సై జి లింబాద్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు పూజల్లో పాల్గొన్న అనంతరం అన్నదానంలో పాల్గొన్న పోలీసులకు మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ కు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ కాశ్విని ప్రణయ్ కుమార్ రాష్ట్ర నాయకులు ఉదయ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ హిందూ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు రాజశేఖర్ విశ్వహిందు పరిషత్ నాయకులు కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు గణేష్ మండపం వద్ద మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం జరిగింది

# సత్తన్ పల్లి రైతు వేదికలో దివ్యంగుల సదరం క్యాంపు

## అడిషనల్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్



ఖానాపూర్ సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )ఖానాపూర్ మండలం లోని సత్తాన్ పల్లి గ్రామ రైతు వేదికలో అయిదు మండలాల దివ్యంగుల సదరం క్యాంపును నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ మంగళవారం ప్రారంభించారు కార్యక్రమంలో ఖానాపూర్ కడెం పెంబి దసరా బాద్ మామడ మండలం లకు చెందిన దివ్యాంగులు పాల్గొని నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో డి ఎల్ పి వో రమేష్ ఎంపీడీఓ లు సునీత రమాకాంత్ ఎంపీవో లు రత్నాకర్ రావు అనిల్ రూపేష్ ఆశిష్ మనిష్మున్సిపల్ చేర్మెన్ రాజురా సత్యం తదితరులు పాల్గొన్నారు దివ్యంగులు సదరం క్యాంపులు సద్విని యోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ అన్నారు

11.09_Thur-Tharanam 1-8.qxd 9/10/2024 6:34 PM Page 6



## నేతాజీనగర్ కాలనీలో ఘనంగా యూత్ ఆధ్వర్యంలో గణనాథుని పూజలు

### బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిదిలో గల నేతాజీనగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. అంకంరావు, శ్రీనివాస్, రవి, వెంకటేష్, మేస్త్రీల కుటుంబ సభ్యులు, కాలనీలో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమా లు నిర్వహించారు. భక్తులు పాల్గొని విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేతాజీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. ముందుగా గణనాథుని నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిశ్చలమైన మనసుతో ఆ గణనాథుని నమస్కరించి సర్వజనులను సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, సత్తెమ్మ, బుజ్జమ్మ, లాల్ రెడ్డి, మణికంఠ, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, సోమిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణ చారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సాయికిరణ్ యాదవ్, అశోక్, సలీం, బాల్ రాజు సాగర్, మహిళా సోదరులు, యువజన నాయకులు, తదితరులు మహా గణనాథుని దర్శించుకున్నారు.

## సున్నం చెరువులో హైడ్రా కూల్చివేతలపై ప్రజాగ్రహం

### బడాబాబులకు నోటీసులా, పేద ప్రజల ఇల్లు కూల్చుతారా

### కిరోసిన్ పోసుకుని బాధితుల ఆత్మహత్యాయత్నం



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారంలోకి వస్తే మా పేద బతుకులు మారుతాయని కోటి ఆశలతో కోరికోరి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి పశ్చాత్తాపపడుతున్నామంటూ పేద ప్రజాగ్రాహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూట కట్టుకుంటుంది. నగరంలో చెరువుల పరిరక్షణేధ్యేయంగా ఏర్పాటు చేసిన హైడ్రా తీరుపై పేదప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. మాదాపూర్ సున్నం చెరువులో పేదల గుండెల్లో గుణపాలు దింపిన హైడ్రా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, హైడ్రాలపై పేదలు మండిపడుతున్నారు. హైడ్రా చేపడుతున్న ఆక్రమణల తొలగింపు చర్యలు బడా బాబులకు ఓ విధమైన న్యాయం. పేద ప్రజలకు మరో న్యాయంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తున్నారు. పెద్దలు ప్రముఖులు నివాసముండే భూములు ఎస్టిఎల్. బఫర్ జోన్ లు అని నిర్ధారించి నప్పటికీ, వారి నివాసాలకు కేవలం నోటీసులు జారీ చేసి సరిపెట్టడమే కాకుండా, ఖాళీ చేసేందుకు సమయాన్నిస్తున్న హైడ్రా, పేదల పై కనీస మానవ త్వంతో కనికరింకూడా చూపడం లేదంటూ పేద ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నోడికి ఒక న్యాయం, లేనోడికి మరో న్యాయమా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, హైడ్రా విభాగాలపై పేదలు విరుచుకుపడ్డారు. శేరిలిం గంపల్లి, బాలానగర్ మండలాల పరిధిలోని మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్ టీఎల్ లో ఉన్న సర్వే నంబర్ 13, 14, 16లలో వెలిసిన పలు అక్రమనిర్మాణాలను ఆదివారం హైడ్రా విభాగం అధికారులు భారీయంత్రాల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. సున్నం చెరువు ఎస్టిఎల్ లో వెలిసిన జీప్లస్ 4 అంతస్తుల రెండు భవనాలు, జీ ప్లస్ 2పెంట్ హౌస్ గల ఒక్క భవనం, ఒక్క డ్రైవన్, ఒక గోదామ్. 25 గుడిసెలు వెలిసినట్లుగా గుర్తిం చిన హైడ్రా విభాగం భారీ పోలీసు బందోబస్తుతో నెలమట్టం చేశారు. హైడ్రా కూల్చివేతలపై అక్కడే నివాసం ఉంటున్న పేదలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు పక్కనే ఉన్న బహుళ అంతస్థుల అపార్ట్మెంట్లు, విల్లాల జోలికి పోకుండా కేవలం పేదోళ్ల నివాసం ఉంటున్న రేకుల షెడ్లు, చిన్న పాటి ఇండ్లను మాత్రమే కూల్చివేస్తారా అంటూ మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకుని నివాసం ఉంటు న్నామని తమ నివాసాలు తొలగించడానికి వ్యతిరేకంగా ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు సలువురు బాధితులు. అక్కడే ఉన్న పోలీసులు, ఇతర విభాగాల అధికారులు వారిని అడ్డుకుని నివారించి అక్కడ నుంచి తీసు కువెళ్లారు. అని, సారూ మేము వలస కూలీలం, భాష కాని భాష, రాష్ట్రం కాని రాష్ట్రం ఎక్కడో మారు మూల ఒరిస్సా నుంచి హైదరాబాద్ నగరానికి వలస వచ్చి మాదాపూర్ లో గుడిసెలు వేసుకుని కూలీ నాలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరు పేదలమని ఆవేదన వ్యక్తం చేశారు. తమనివా సాలపై హైడ్రా విభాగం ఉక్కుపాదం మోపడంతో సుమారు గత పది సంవతత్సరాల నుండి ఇక్కడే ఉంటూ దొరికిన పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న తమ లాంటి వారి నివాసాలను నెల మట్టం చేసి తల దాచుకునే గుడు గుడ్డ లేకుండా చేశారని బాధితులు బోరుమన్న తీరు అందరిని కలచివేసింది కానీ హైదా సిబ్బందికి కానరా లేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఆదివారం తెల్లవారుజామున వచ్చి గుడిసెలో ఉన్న వంట సామాగ్రిని బయట వేసి మరి గూడును నెలవుట్టం చేశారని వాపోయారు. సుమారు 25 గుడిసెలలో నివాసం ఉంటున్న కుటుంబాలను పిల్లలు ఉన్నారనే కనికరం చూపకుండా అధికారులు తమ గుండెల్లో గుణపాలు దించారని బాధిత కుటుబాలు తమ ఆవేధనను వెల్లబోసు కున్నారు. మా పేదల ఉసురు పోసుకున్నారు.గత కొంత కాలంగా ఇక్కడే ఉంటూ రాళ్లు కొట్టుకుంటూ జీవనం సాగిస్తూ రూపాయి, రూపాయి కూడా బెట్టుకుని తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుని పిల్లా పాపలతో నివాసం ఉంటున్న తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేలమట్టం చేసి తమ బతులుకులను రోడ్డు పాలు చేశారని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు. మా పేదల ఉసుర పోసుకున్నారు. కూలి నాలి చేసుకుంటూ గుడెసెలలో జీవిస్తున్న తమ లాంటి పేదలపై కన్నెర చేసి తల దాచుకునేందుకు వేసుకున్న గుడిసెలు నేలమ ట్టం చేశారు. పేదల పై మీ ప్రభుత్వానికి ఉన్న కక్ష ఈవిదంగా నిరూపించారు. కానీ మా పెదల ఉసురు ఊరికే పోదు సారూ అంటూ ఓ మహిళా భోరుమంటూ కన్నీరు మున్నీరయ్యారు. మీరు చేస్తుంది సరైనదే కావచ్చు కానీ మాకు ముందస్తూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా తమ గుడిసెలపై పడి నేలమట్టం చేయటం సరికాదని బాధిత కుటుంబానికి చెందిన వెంకటేష్ భార్య ఏడుస్తూ సీఎం కు శాపనార్థాలు పెట్టిన తీరుతో హైడ్రా శభాష్ అన్న నగరవాసులు ఒక్కసారిగా సీరియస్ అయ్యారు. ఆదిలో అత్యంత ప్రజాదరణ పొందిన హైడ్రా కూల్చివేతలతో ప్రజాగ్రహాన్ని కూడగట్టుకోవడం గమనార్హం.

## గ్రామాలను అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### కడెం ప్రాజెక్ట్ కు10 కోట్లతో మరమ్మత్తులు

### పూర్తి ప్రాజెక్ట్ సురక్షితంగా ఉంది.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన - పలువురికి పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేత





ఖానాపూర్ (జన్నారం ) సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి,అద్భుతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం జన్నారం మండలంలోని రాంపూర్,తిమ్మాపూర్,తపాలాపూర్,సింగరాయిపేట,రొటీగూడ,చింతగూడా తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి-ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ కు పట్టించుకోలేదని ప్రాజెక్టు డేంజర్ జోన్లోకి వెళ్ళిందని దీని మూలంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగి తీవ్ర నష్టం జరిగితే ముంపు ప్రాంతాల గ్రామాలకు పట్టించకుండా గాలికి వదిలేశారని పేర్కొన్నారు.కడెం ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 9కోట్ల 46 లక్షలు కేటాయించి బాగు చేసిందని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఇప్పటికి సురక్షితంగా ఉందని పేర్కొన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టను బాగు చేయిస్తామన్నారు.పంట నష్టపోయిన రైతులు దిగులు చెందోద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు.గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామన్నారు.త్వరలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు,కొత్త పెన్షన్లు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

### మియాపూర్ డివిజన్ కార్యదర్శి..ఇస్లావత్ దశరథ్ నాయక్

### కరపత్రం విడుదల చేసిన ఎం సిపిఐ (యు)మియాపూ ర్..డివిజన్ నాయకులు




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (తరణం ప్రతినిధి):వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వార్షికోత్సవ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగానే మియాపూర్ డివిజన్ ముజఫర్ అహ్మద్ నగర్ పార్టీ జిల్లా కార్యాలయం ముందు మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ..భూమికోసం విముక్తి కోసం ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగింది నీ బాంచన్ దొరా నీ కాల్మొక్కుత అన్న సామాన్య ప్రజలను చైతన్యపరిచి ఆయుధాలు పట్టి సాయిధాలు గా మలచిన చరిత్ర కమ్యూని స్టు పార్టీది. ఎర్రజెండాది. ఆనాటి పోరాట ఘట్టాలను భావితరాల ప్రజలకు మరి అంత కొనసాగించుటకు ఎంసీపీఐ (యు)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీఖున ఓంకార్ భవన్ బి ఎన్ హాల్లో జరిగే వీర తెలంగాణ సాయుద పోరాటం వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, నాయకులు డి మధుసూదన్, యం డి సుల్తానా బేగం, శంకర్, ఇషాక్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఏరియా హాస్పిటల్ పని చేస్తున్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

### కార్యదర్శులు టి రామకృష్ణ, కే చందు యాదవ్ డిమాండ్

### ఆసుపత్రి ముందు కార్మికతతో కలిసి నిరసన ధర్నా



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి కార్మికులకు జీతాలు పెంచాలని కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరై టి రామకృష్ణ, చందు యాదవ్ మాట్లాడుతూ..జిల్లా ఏరియా హాస్పిటల్ మెడికల్ పనిచేస్తున్న పేషంట్ కేర్ శానిటేషన్, సెక్యూరిటీ కార్మికుల జీతాలు గత నాలుగు నెలలుగా ఇవ్వడం లేదు దీనిపైన ఎన్నోసార్లు డిఎంహెచ్ ఓకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, సమస్య పరిష్కారం కాలేదు సెప్టెంబర్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో నిరసన ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నా మని జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ అనురాగిణిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో ప్రజలు అతలాకుతుల మవుతున్నారని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంది ప్రమాదం ఉందని అందుకే నిరవధిక సమ్మె చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వానికి స్పందించి కార్మికులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రావణ్ కుమార్ యాదవ్, కౌన్సిల్ సభ్యులు కే ఖాసీం, ఆంజనేయులు, పద్మమ్మ, ఔట్సోర్సింగ్ కార్మికులు, తదిరథులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు వద్దు జీవితమే ముద్దు



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 10,(తరణం ప్రతినిధి ): ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆసుపత్రి సిబ్బంది, సాధన నర్సింగ్ కాలేజ్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫార్మా, శ్రీనివాస ఫార్మా కళాశాలల విద్యార్థులతో మంగళవారం నాడు ఆత్మహత్యలు వద్దు ం జీవితమే ముద్దు, ఆశతో జీవిద్దాం ం ఆత్మహత్యలు నివారిద్దాం అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గతంలో కన్నా ఈ సంవత్సరం ఆత్మహత్యలు పెరిగాయని, భారతదేశంలో ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, యువత, రైతులు, మహిళలు ఎక్కువగా ఆత్మహత్యల ఆలోచన చేస్తున్నారని వివరించారు. మానసిక ఆందోళనను పెరగడం వలనే ఆత్మహత్యల ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితి నుండి వారిని బయటపడేసేందుకు తోటి వారు వారికి భరోసా కల్పించాలన్నారు. ఆత్మహత్యల ఆలోచన చేసే వారికి కౌన్సిలింగ్, వైద్య సహాయం కోసం 14416 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

11.09_Thur-Tharanam 1-8.qxd 9/10/2024 6:34 PM Page 7



# ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు సత్యనరసింహ గుప్త మృతి



రాజంపేట. సెప్టెంబర్. 10 (తరణం ప్రతినిధి)రాజంపేట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, పట్టణ ప్రజలకు సుపరిచితులు ఆయిన పచ్చిపులుసు సత్యనరసింహగుప్త నిన్న రాత్రి ఒంటిగంట ప్రాంతంలో హైద్రాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గుండె పోటుతో మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన రాజంపేట నుంచి హైదరా బాదు కు వెళ్లి అక్కడే తన పిల్లల వద్ద ఉంటున్నారు. సత్యనరసింహగుప్త ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సంఘానికి, అమ్మవారిశాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సత్య నరసింహ గుప్తా ఆర్టీసీలో కండక్టర్ గా పనిచేశారు. తర్వాత కొద్ది రోజులకు ఉద్యోగానికి వి ఆర్ ఎస్ ఇచ్చారు. అనంతరం రాజంపేట పట్టణం నాగుల మాను వీధి, గాంధీ విగ్రహం వద్ద హోం నీడ్స్ వ్యాపారాన్ని ప్రారంభించి కొద్ది రోజులు వ్యాపారం చేశారు. అంతకుముందుగా కేబుల్ టీవీ లో పార్ట్నర్ గా ఉన్నారు. సత్య నరసింహ గుప్తా రాజకీయాల్లో కూడా పనిచేసి పార్టీల కతీతంగా నాయకుల వద్ద మంచి పేరు సంపాదించు కున్నారు. సత్యనరసింహగుప్తకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు . అకస్మాత్తుగా ఆయన గుండెపోటుతో మృతి చెందడంతో ఆర్యవైశ్య సంఘాల నాయకులు బంధువులు స్నేహితులు రాజకీయ నాయకులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# అనాధలకు ఆపన్నహస్తమైన ఉపాధ్యాయుడు

- అనాధ పిల్లలకు విద్యాభ్యాసం కోసం సహాయం
- వృద్ధులకు ఆరోగ్యం కోసం, వైద్య పరీక్షల కోసం ఆర్ధిక సహాయం
- చిన్నతనంలో కష్టాలను చని చూశాం
- మానవత్వంతో సహాయం అందిస్తున్నాం
- చింతరాజుపల్లి ఉపాధ్యాయుడు బల్లపాల ప్రభూషణ





ఒంటిమిట్ట సెప్టెంబరు 10 తరణం విలేఖరి తల్లిదండ్రులు లేని అనాధలకు,వారి విద్యాభ్యాసం కొరకు తన వంతు సాయంగా, చేదోడు వాదోడుగా ఓ ఉపాధ్యాయుడు ఆపన్న హస్తమయ్యాడు. కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజు పల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బల్లపాలా ప్రభూషణ వృద్ధులకు, అనాధ పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆయన మంగళవారం పాఠశాలలో మాట్లాడుతూ తాను చిన్నతనం నుండి ఎన్నో ఇబ్బందులు పడి, కష్టాలను అనుభవించి పల్లె ప్రాంతంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించానని అన్నారు. పేద ప్రజలు తమ బిడ్డల అవసరాలను తీర్చుటకు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో తనకు ఉద్యోగం వచ్చినప్పటినుండి గమనిస్తూ ఉన్నానని అన్నారు. అలాంటి పరిస్థితులను చూచి తమ హృదయం చలించిపోయినదని, తన వంతు సహాయ సహకారంగా వృద్ధులకు, అనాధలకు, పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నామని అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి హరిజనవాడకు చెందిన తల్లి తండ్రి లేని అనాధ అయిన సగినాలా వెంకటేష్ ను చేరదీసి ఒక సంవత్సరానికి తన ఖర్చులకు సరిపడా డబ్బును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు మందులకు, ఆరోగ్య పరీక్షల నిమిత్తం తన వంతు సహాయంగా డబ్బును పంపిణీ చేశారు. మందులను తెచ్చుకోలేని వృద్ధులకు తానే ఆపన్న హస్తమై మందులను తెచ్చి పంపిణీ చేశారు. తాను చేస్తున్న సహాయ సహకారాలను చూచి చింత రాజు పల్లి హరిజనవాడ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనాధలను, నిస్సహాయులను చూచి ఆయన చలించిపోయి సహాయ సహకారాలు అందించడంతో ఆయన మా మనసులలో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని కొనియాడారు.

# సుస్థిరమైన శాంతిని నెలకొల్పడానికి విద్యార్థినుల చే ప్రతిజ్ఞ.

## గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర.

మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రపంచ శాంతి కొరకు ఒక బిలియన్ యువత ప్రతిజ్ఞ కార్యక్రమం లో భాగంగా యు ఆర్ ఐ ఆదేశాల మేరకు గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థిను ల చే ప్రతిజ్ఞ ను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని మరియు సౌభ్రావతత్వాన్ని నెలకొల్పేందుకు అవి శ్రాంతంగా మరియు ఎల్లవేళలా తమ వంతు కృషి చేస్తామన్నారు. అన్వాయుధాలకు వ్యతిరేకం గా తాము పోరాడుతామని పేర్కొన్నారు. జీవ రాసులను నాశనం చేసే ప్రమాద కరమైన ఆయుధాలు లేని ప్రపంచాన్ని చూడాలనేదే తమ కళ అన్నారు. ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ భావి భారత పౌరులందరు శాంతియుతమైన ప్రపంచాన్ని వారసత్వంగా పొందడానికి హింసకు దూరంగా వుండాలన్నారు. అప్పుడే ప్రపంచంలో అందరు ప్రశాంతంగా జీవనం సాగించ గలరనవిశ్వాసం వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు విద్యార్థిదశ నుండే శాంతి కోసం ప్రతిన పునాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ జ్యోతి సొసైటీ వ్యవస్థాపకరాలు బి సుభద్ర, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ అధికారి సేగు రెడ్డప్ప రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనం లో అపశృతులు అరికట్టాలి..

## డాక్టర్ నరేడ్డి తులసిరెడ్డి.
## కాంగ్రెస్ పార్టీ నాయకులు



కమలాపురం, వేంపల్లి, సెప్టెంబర్, 10(తరణం విలేకరి) వినాయక నిమజ్జనం సందర్భంగా లో అనేక చోట్ల అపశృతులు చోటు చేసుకోవడందురదృష్టకరం,బాధాకరం..నిన్నటి రోజు సోమవారం కడప జిల్లా,కమలాపురం నియోజకవర్గం వీరపునాయుని పల్లి మండలం పాలగిరి గ్రామం వద్ద మొ గమూరు ఏటిలో పడి వేంపల్లి గ్రామానికి చెందిన 38 ఏళ్ల బేల్దారి రాజా,25 ఏళ్ల ట్రాక్టర్ డ్రైవర్ వంశీ మృతిచెందారు.అదేవిధంగా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం,ఆంజనేయపురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల ఇంటర్ విద్యార్థి పోలేపల్లి గౌతం కాలేటి వాగులో నిమజ్జనం పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో నేర్సుపల్లి క్రాస్ వద్ద ట్రాక్టర్ మీదనుండి క్రిందపడి చనిపోయాడు.ఆదిత్య అనే వ్యక్తికి గాయాలయ్యాయి.. తిరుపతి జిల్లా,వాకాడు మండలం నాయుడుపేట గ్రామ ప్రజలు సముద్రంలో వినాయక నిమజ్జనం చేస్తుండగా 22 ఏళ్ల ఫయాజ్,మునిరాజా ,మరొక వ్యక్తి సముద్రంలో గల్లంతయ్యారు.ఫయాజ్ శవం కూడా దొరికింది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి.ఇంకా వారం రోజుల పాటు నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగుతాయి.తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకోవచ్చు.కాబట్టి వినాయక నిమజ్జనం సందర్భంగా అటు కార్యక్రమం నిర్వాహకులు,ఇటు పోలీసు లు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

# వెలుగు సంస్థ లో శ్రవణ యంత్రము, చంక కర్రలు మరియు హ్యాండ్ స్టిక్ ఉపకరణాల పంపిణి.



మదనపల్లి సెప్టెంబర్ 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి వెలుగు సంస్థ నందు శ్రవణ యంత్రము, చంక కర్రలు మరియు హ్యాండ్ స్టిక్ ఉపకరణాలను అందజేశారు. మంగళవారం మదనపల్లి మండలం, కొండమర్రి పల్లి, బసినికొండ గోవర్ధన్ కాలనీ కి చెందిన దివ్యాంగుడైన కాయల రాజశేఖర్, వయస్సు ( 33 ) కి శ్రవణ యంత్రము, గుర్రంకొండకు చెందిన దివ్యాంగురాలు చిన్నారి యస్. అనిశా ఫాతిమా వయస్సు (10) అమ్మాయికి చంక కర్రలు మరియు బి. కొత్తకోట మండలం, బండారు వారిపల్లి, సీతువారిపల్లి లో నివాసం ఉంటున్న మేకల వెంకట రమణ రెడ్డి వృద్ధుడికి హ్యాండ్ స్టిక్ ను వెలుగు ప్రాంగణం లో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి అందజేశారు.

# వినాయక మండపంలో షిరిడి సాయి కమిటీ అఖండ భజన.



కడప సెప్టెంబర్ 10 (తరణం విలేకరి) వినాయక కమిటీ ప్రతినిధులు ఎం నర్సింగరావు ఎం వెంకటరమణ ఆహ్వానం మేరకు శ్రీ షిరిడి సాయి కమిటీ అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా షిరిడి సాయి కమిటీ వినాయక మండపంలో వినాయక ఉత్సవాల్లో భజన చేయడం ఆనవాయితీగా వస్తుందని షిరిడి సాయి వినాయక కమిటీ ప్రతినిధులుకొయ్య వెంకటరమణారెడ్డి,డి వ్యాసశర్మ, జి శంభుడు,ఎం నర్సింగరావు, ఎం వెంకటరమణ మజ్జి శ్రీను పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో భాగంగా చెట్టు భజన, తోలు బొమ్మలాటలు, సాము గరిడీలు, కోలాటలు తదితర సంస్కృతిక కార్యక్రమాలు నేటి తరానికి తెలిసేలా అగనంపూడి లో ఉన్న ప్రతి ఆలయ కమిటీ సభ్యులు ఒకటిగా ఏర్పడి ఒక ఉత్సవం లా చెయ్యాలని, కె రమణారెడ్డి, డి వ్యాసశర్మ, ఎం నరసింగరావు, మజ్జి శ్రీను, ఎం వెంకటరమణ భక్తులను ఉద్దేశించి చెప్పారు.ఈ కార్యక్రమం లో కె వెంకట రమణారెడ్డి, డి వ్యాస శర్మ, జి శంభుడు, ఎం నరసింగరావు, ఎం వెంకటరమణ, మజ్జి శ్రీను,పి ఎల్ ఎన్ రాజు, ఆర్ టి సి చిన్న, వంకర రాము,మహిళా కమిటీ సభ్యులు డి సత్య లక్ష్మి, ఆర్ సత్య శ్రీ దేవి, రాజ్యలక్ష్మి, దీపాలు అమ్మ పాల్గొన్నారు. షిర్డీ సాయి కమిటీ వారిని వినాయక కమిటీ వారు ఘనంగా సత్కరించారు.

# భాకరాపేటలో ఘనంగా అన్నదానం



సిద్ధవటం సెప్టెంబర్ 10(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో రామాలయం వీధిలో మహాగణపతి సిద్ధి వినాయక విగ్రహం వద్ద 20వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడమైనది అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి వినాయక కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# క్యాన్సర్ రహిత కోవ్వూరు నియోజకవర్గమే లక్ష్యం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




నెల్లూరు సెప్టెంబర్ 10(తరణం బ్యూరో )క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గమే లక్ష్యంగా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్, టిటిడి స్విమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే మొబైల్ పింక్ బస్సును జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ..కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వారం రోజులపాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్యాన్సర్ వ్యాధిపై ఉన్న భయాన్ని పారద్రోలెందుకు ఎంతో ఖరీద్కైన స్క్రీనింగ్ పరీక్షలను నియోజకవర్గంలోని ప్రజలకు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ఈ మొబైల్ బస్సులో అత్యాధునిక అడ్వాన్స్‌డ్ ఎక్విప్మెంట్‌తో మూడు రకాల క్యాన్సర్ పరీక్షలను స్విమ్స్ వైద్యుల పర్యవేక్షణలో పూర్తి ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తి ఉచితంగా మెరుగైన వైద్యం అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో పర్యటించినప్పుడు క్యాన్సర్ రోగులు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయానన్న ఆమె భవిష్యత్‌లో ఎవరూ ఇలాంటి కష్టాలు పడకూడదని ఈ పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో క్యాన్సర్ రోగులు కూడా ఈ బస్సు వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుంటే, వారికి ఆరోగ్యశ్రీ లేదా టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా వైద్యాన్ని అందించనున్నట్లు ఆమె వివరించారు. ఈ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను విజయవంతం చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించాలని, ప్రజలందరూ కూడా భయాన్ని విడనాడి ఈ పరీక్షలను చేయించుకునేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి : కలెక్టర్జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. మంచి ఆలోచనతో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వేమిరెడ్డి దంపతులకు, టిటిడి స్విమ్స్ వైద్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించే అవకాశం కలుగుతుందన్నారు. రెండు, మూడు దశల్లో క్యాన్సర్ ను గుర్తిస్తే వైద్యం చేయడం చాలా కష్టతరంగా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందుగానే పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ బారి నుంచి విముక్తి పొందాలని సూచించారు. స్విమ్స్ ఆధ్వర్యంలో సుమారు 25వేల మందికి ఈ పరీక్షలు నిర్వహించగా సుమారు 1500మందికి క్యాన్సర్ ఉన్నట్లు ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వారందరికీ పూర్తి ఉచితంగా అత్యాధునిక వైద్యం అందించి కాపాడినట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతిఒక్కరూ కూడా భయాన్ని వీడి ఈ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..రూ.10వేల వరకు ఖర్చు అయ్యే ఈ పరీక్షలను విపిఆర్ ఫౌండేషన్, స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 3.50 కోట్ల రూపాయల విలువైన ఈ మొబైల్ బస్సును స్విమ్స్‌కు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు విరాళంగా అందించారని, ఈ మొబైల్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను అధికసంఖ్యలో చేసి క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, డాక్టర్ అర్జున్‌రెడ్డి, స్థానిక నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, స్విమ్స్ వైద్యులు, సిబ్బంది, జిల్లా వైద్యారోగ్యశాఖ ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత దినపత్రికల కొనుగోలుకు ఆహ్వానం

కడప, సెప్టెంబర్ 10 (తరణం బ్యూరో) : సమాచారశాఖ కార్యాలయంలో నిల్వ ఉన్న పాత దినపత్రికల (న్యూస్ పేపర్స్) కొనుగోలుకు ఆశక్తి గల వాళ్ళు ఈ నెల 17వ తేదీ లోపు సీల్డ్ కొటేషన్స్ సమర్పించాలని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి. వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-4-2020 నుండి 29-2-2024 సంవత్సరం వరకు తెలుగు, ఇంగ్లీష్ దిన, వార, మాస పత్రికలను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారుఅత్యధిక ధరకు కొటేషన్ సమర్పించిన వారికి తేది. 18-09-2024 (బుధవారం) న ఉదయం 11.00 గంటలకు స్థానిక కలెక్టరేట్లోని ఓ - బ్లాకులోని సమాచార, పౌర సంబంధాల శాఖ , జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆవరణలో పాత దినపత్రికలను ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వేలం వేయడం జరుగుతుందన్నారు . ఆసక్తిగల వారు ఈ వేలంలో పాల్గొనాలన్నారు . వేలం నిర్వహణలో తుది నిర్ణయం సమాచార శాఖ అధికారులదే అన్నారు . ఈ వేలానికి సంబంధించి మరింత సమాచారం కోసం 9121215360, 9121215310, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు

# విద్యాహక్కు, ఉచిత న్యాయ సహాయము, ప్రీ లిటిగేషన్ కేసులపై న్యాయ విజ్ఞాన సదస్సు

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్



కడప, సెప్టెంబరు 10 (తరణం ప్రతినిధి )2024 సెప్టెంబర్ 10 వ తేదిన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం -సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప న్యాయ సేవా సదన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిమినల్ కేసులు సివిల్ కేసుల పట్ల అవగాహన కలిగించారు, విద్య హక్కు, ఉచిత న్యాయ సహాయము, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పథకములు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, జాతీయ లోక్ అదాలత్, ప్రీ లిటిగేషన్ కేసులు, మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి లా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

### బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.

అన్నమయ్య సెప్టెంబర్ 10( తరణంబ్యూరో )అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలనుమంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతమంది, పాఠశాలకు హాజరైన వారు ఎంతమంది అని ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.విద్యార్థుల సంఖ్య, పాఠశాలలో రోజువారి అమలు చేస్తున్న మెనూ వివరాలను, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వహణలపై పాఠశాల హెడ్మాస్టర్ వై రమాదేవిని వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టరు.ఈ సందర్భంగా పాఠశాలలోని గట్టుపై కూర్చొని.. విద్యార్థినులతో మమేకమై చదువు పై వారికి గల ఆసక్తి, పాఠశాలలో విద్యాబోధన తదితర అంశాలలో వివరాలు అడిగి ఆయన తెలుసుకున్నారు అమలు చేస్తున్న మెనూ నాణ్యతగా ఉందా లేదా అని విద్యార్థులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్.మెనూ నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థినిలు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో భోజనం చేసి మెనూ నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్.పాఠశాలలో సమస్యల ఏమైనా ఉన్నాయని ఆరా తీసిన జిల్లా కలెక్టర్.పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అలాగే త్రాగునీటి ఏర్పాటు కావాలని కలెక్టర్ కు విన్నవించిన విద్యార్థినిలు. ఉపాధి హామీ క్రింద ప్రహరీ గోడ కొరకు ప్రతిపాదనలు ఇచ్చామని, ఇంకనూ మంజూరు కాలేదని కలెక్టరుకు వివరించిన పాఠశాల హెడ్మాస్టర్ .పాఠశాల



ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని, ప్రత్యేక నిధులతో త్రాగునీటి కొరకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ మేరకు నేడే సర్వేయర్ తో పాఠశాల ప్రహరీ గోడ కు సంబంధించి కొలతలు వేయించాలని ఆదేశాలు జారీచేసిన జిల్లా కలెక్టర్.సమస్యలపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ తీరుపై హర్షాన్ని వ్యక్తం చేసిన విద్యార్థినిలు, ఉపాధ్యాయులుతమ పాఠశాలకు మరొకసారి రావాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన విద్యార్థినిలు. తప్పకుండా వస్తానని హామీనిచ్చిన జిల్లా కలెక్టర్. విద్యార్థినులందరూ బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని.. భవిష్యత్తును బంగారం చేసుకోవాలని విద్యార్థినిలకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విశ్వ భారతి స్కూల్

### -విద్యార్థులకు నగదు బహూకరణ



లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 10 తరణం విలేఖరిమార్చి 2024 లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు డైరెక్టర్ రామచంద్రయ్య , కరెస్పాండెంట్ రఘునాధారాజులు నగదు బహుమతిని ప్రధానం చేశారు. 580 మార్కులు సాధించి మండల , స్కూల్ ప్రథమ స్థానం సాధించిన చైతన్య కు 16116 రూపాయలు , మాథెమాటిక్స్ సబ్జెక్ట్ లో 100 కి 100 సాదించిన చైతన్య , సంధ్య , సఫియా , ముఫ్లిహ ,నితీష, శ్రీలక్ష్మి లకు ఒక్కొక్కరికి 6000 రూపాయలతో పాటుగా జ్ఞాపికను , అలాగే 99 మార్కులు సాదించిన కీర్తన్ కుమార్ రాజు , అశోక్ , హేమ , అక్షయ లకు ప్రోత్సాహకంగా 1000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక ను మాథ్స్ ఉపాధ్యాయుడు గంగాధర్ రాజు అందచేశారు. సోషల్ సబ్జెక్ట్ లో 99 సాదించిన నితీషాకు 2116 , 98 మార్కులు సాదించిన బ్రహ్మయ్య , అశోక్ లకు ఒక్కొక్కరికి 1116 రూపాయలు సోషల్ ఉపాధ్యాయుడు నాగ చంద్రాయుడు అందచేశారు. అనంతరం డైరెక్టర్ రామచంద్రయ్య , కరెస్పాండెంట్ రఘునాధారాజులు మాట్లాడుతూ కష్ట పడి చదివితే మంచి ఫలితాలు సాదించగలమని నిరూపించిన విద్యార్థులును అభినందించి , భవిష్యత్తు లో మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు , స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రవీంద్ర ,ఉపాధ్యాయులు చంద్రాయుడు , దర్బార్ , ప్రతాప్ , స్వామికొండ , రవికుమార్ , తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడాలి

### ఏఐటీయూసీ 'సిఐటియు' సిపిఐ నాయకులు

రాజంపేట.సెప్టెంబర్.10 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోరాడి బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని పూర్తి సామర్థ్యంతో పరిశ్రమ నడవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపుమేరకు మంగళవారం ఉదయం రాజంపేట బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్లో ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలు రవికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు పరిశ్రమ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని, విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షలు మాత్రమే ఉత్పత్తి చేశారన్నారు. గత సంవత్సరం రోజుకు రూ. 10 కోట్లు నష్టం రాగా, నేడు రోజుకు రూ. 15 కోట్లు చొప్పున నష్టం వస్తున్నదని, విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైనదిగా డిమాండ్ ఎక్కువగా ఉన్న స్టీల్ కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల్లోకి నెట్టి కార్పొరేట్ వారికి దారా దత్త%శీ% చేయాలని కుట్ర చేస్తున్నద అన్నారు. మరోవైపున ఉద్యోగులను తొలగించడానికి విఆర్ఎస్ పథకానికి రూ.1210 కోట్లు యాజమాన్యం మంజూరు చేసిందనీ, కార్మికులకు జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ కార్మికులను బయటకు గెంటివేయడానికి మాత్రం డబ్బులున్నాయ అని వారు ప్రశ్నించారు. కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అధికారులకు జీతాలు చెల్లించకుండా ఉన్న హక్కులన్నీ లాగివేస్తూ కేంద్ర ప్రభుత్వం ముప్పెట దాడి సాగిస్తున్నదని, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ పరిశ్రమను, కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ స్టీల్ పరిశ్రమను సందర్శించారని, విశాఖ ఉక్కు పరిశ్రమ దేశంలోనే అత్యుత్తమ ఉక్కు పరిశ్రమని కొనియాడారని, 45 రోజుల్లో విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని, మోడీ ని ఒప్పించి విశాఖ ఉక్కు పరిశ్రమ పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారన్నారు. నేటికి రెండు మాసాలు దాటినా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ సమర్ధవంతంగా నడపడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోగా, ప్లాంట్ నాశనం చేయడానికి అన్నిప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. కోకింగ్ కోల్ పక్కనే ఉన్న గంగవరం పోర్టులో నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్లోకి రానివ్వడం లేదనీ, సెయిల్లో విలీనం చేయడానికిగానీ, సొంత గనులు సమకూర్చడానికి గానీ వర్కింగ్ క్యాపిటల్కు బ్యాంకులు హామీనివ్వడానికి గానీ ఎన్.ఎం.డి.సి. నుండి కొంతకాలం ఇనప ఖనిజాన్ని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్కు అప్పుగా ఇవ్వడానికి గానీ ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టినప్పటి నుండి కేంద్రప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే నని కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటి వరకూ పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.58 వేల కోట్లు పైగా చెల్లించిందన్నారు. రైతులు 20 వేల ఎకరాల భూమిలిచ్చి త్యాగంచేశారని, 32 మంది ప్రాణాల బలిదానంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖ స్టీలు ప్లాంటును సాధించుకున్నారన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలముందు ప్రైవేటీకరణ చేయాలని టెండర్లు కూడా పూర్తి చేసిన నగర్నార్ (చత్తీస్ఘడ్) ను ప్రైవేటీకరణ చేయడం లేదని అమిత్ ప్రకటించారన్నారు. ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించిన తెలంగాణాలోని సింగరేణి కోల్న ప్రైవేటీకరణ చేయబోమని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారనీ,మరి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల ఎందుకు వివక్ష? ఆంధ్ర ప్రదేశ్ ను విడగొట్టి ప్రత్యేక హోదా లేకుండా చేసి, ఉన్న ఏకైక భారీ పరిశ్రమను విదేశీ కంపెనీలకు అమ్ముకోవడం ఏమి దేశభక్తి అని వారు ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలముందు పూర్తి హామీ నిచ్చిందనీ, తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతోనే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నడుస్తున్నదన్నారు. టీడీపీ, ఎన్డీఏ లో భాగస్వామ్యంగా ఉండి కూడా విశాఖ ఉక్కు పరిశ్రమను ఎందుకు కూటమి ప్రభుత్వం కాపాడలేక పోతుందో చెప్పాలని, ఇప్పటికైనా టీడీపీ నాయకత్వం కేంద్ర బీజేపీ పై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీలు కాపాడాలనీ కోరారు. ఆంధ్రరాష్ట్రంలోని పరిశ్రమల మణిహారమైన విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మహేష్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, రమణ, సురేష్, పరమయ గారి సుబ్రహ్మణ్యం, నరసింహ, రాఘవేంద్ర ,రవి, లోకేష్ , ఆంజనేయులు, లింగన్న ,రంగన్న, బలరాం, కృష్ణ, విఠోబా, సీఐటీయూ ప్రసాద్, రమణ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.